మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
బుధవారం | 11 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8



## కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, సీపి



**ఖమ్మం, అక్టోబర్ 10(మనం న్యూస్):** నూతన కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ మంగళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు తదితరాలు పరిశీ లించారు. కంట్రోల్ రూమ్ లో ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల వివరాలు, సంప్రదించాల్సిన నెంబర్లను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శించాలన్నారు. ఏ ఫిర్యాదు ఏ అధికారికి చేయాలో ప్రోటోకాల్ చార్ట్ ను ప్రదర్శించాలన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950, 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదులు, సందేహాలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఉర్దూ అధికారి ఎం. తిరుపతి, రజిత తదితరులు ఉన్నారు.

# గులాబీలో జోరు.. హస్తంలో టెన్షన్



## సిఎం టూర్ ఖరారు

**3 సార్లు జిల్లాలో ప్రచారం** 2లో ...

**ప్రచారంలో ముందున్న బిఆర్ఎస్ అభ్యర్థులు**
**ఇంటింటికి కాంగ్రెస్ అంటూ ఆశావహుల ప్రచారం**
**వామపక్షాలతో పొత్తు-తేలని స్థానాలు**
**కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన**

**ఖమ్మం, అక్టోబర్ 10 (మనం బ్యూరో) :** గులాబీలో పార్టీలో జోష్ నెలకొంది. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో ముందున్నారు. ఈ నెల 27న, నవంబర్ 1, 5న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిఎం కేసీఆర్ ప్రచారం చేయనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా కాంగ్రెస్‌లో అభ్యర్థుల ఖరారు కాకపోవడంతో ఆశావహుల్లో గందరగోళం నెలకొంది. ఇంటింటికి కాంగ్రెస్ అంటూ ప్రజల్లోకి వెళ్తున్నా ఎవరికి సీటు వస్తుందనే విషయంలో స్పష్టత లేక క్యాడర్‌లో భయాందోళన నెలకొంది. ఎవరికి సీటు వచ్చినా పార్టీ గెలిపించుకుంటామని ప్రకటించడమే ఒక్కటే సానుకూలమైన అంశంగా చెప్పవచ్చు.

**ఇక ప్రచారం ఉధృతం**

దసరా పండుగ తర్వాత ప్రచారం ఉధృతమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగష్టు 21న బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. అప్పటి నుండి మొన్న ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు అభివృద్ధి, సంక్షేమ 2లో..

# కాంగ్రెస్‌లోకి మాజీ ఎంఎల్‌సి..?

## గురువు బాటలోనే శిష్యుడు
## బుజ్జగిస్తున్న పార్టీ అధినాయకులు



**భద్రాచలం, అక్టోబర్ 10( మనం న్యూస్):** భద్రాచలం డివిజన్‌కు చెందిన ఓ మాజీ ఎంఎల్‌సి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో అలెర్టయిన బిఆర్ఎస్ అధిష్టానం ఆయనను బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అనేక ఒడిదుడుకుల మధ్య ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు పేరును బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీలోకి చేరడం ,ఆ తర్వాత మళ్లీ బిఆర్ఎస్ పార్టీలో చేరిన వెంటనే ఎమ్మెల్యే అభ్యర్థిగా తెల్లం వెంకట్రావుని అధిష్టానం ప్రకటించటం స్థానిక మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నాయకులకు అసంతృప్తికి గురి చేసింది. మొదటి నుంచి బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్సీకి, ఆయన వర్గం అయిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోధ బోయిన బుచ్చయ్య కి నచ్చలేదు. 2లో..

# పకడ్బంధీగా ఎన్నికల నిర్వహణ

## అమలులోకి ఎన్నికల కోడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
## మీడియా సెంటర్ ప్రారంభం
## మీడియా సమావేశంలో కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 10(మనం బ్యూరో) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సోమవారం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లాకలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జెడ్పి సమావేశ మందిరంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్, నిబంధనలను పోలీస్ కమిషనర్ తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా లెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని అన్నారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నామని, నామినేషన్ల స్వీకరణకు నవంబర్ 10 చివరి తేదీ అని, 13న స్క్రూటిని నిర్వహించనున్నామని తెలిపారు. నవంబర్ 15 న 2లో..

# కొత్తగూడెం సీటు కాంగ్రెస్‌కు పదిలం

## – అయోమయానికి గురి కావద్దు – కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు కొత్తగూడెం నియోజకవర్గం టికెట్ కాంగ్రెస్ కి ఇవ్వాలి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 10 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం సీటు కాంగ్రెస్ కు పదిలమని బి.బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు రాయల శాంతయ్య, ఎ.బ్లాక్ అధ్యక్షులు చావా వీరయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాలకు సంబంధించిన అద్యక్షులు, కార్యనిర్వాహక కమిటీలతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొత్తగూడెంలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ఎక్కువ,అధిష్టానం ఆలోచన చేయాలని, 1989 నుండి కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ను బీసీలకు కేటాయిస్తూ వస్తున్నారని, ఇప్పటికీ కూడా కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తల్లిపాలను తాగి రొమ్ము గుద్దినట్లు పార్టీని మోసం చేసి వెళ్లిపోయారని, తప్పనిచ్చి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు చెదిరిపోకుండా ఉందని బి బ్లాక్ అధ్యక్షులు శాంతయ్య, ఎ బ్లాక్ అద్యక్షులు చావా వీరయ్య చౌదరి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి అధ్యక్షులు పాల్, బీసీ సంఘం అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు తదితరులు పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచు కోటని, కాంగ్రెస్ పార్టీ టికెట్ నియోజకవర్గానికి కేటాయించాలని నియోజకవర్గ పట్టణ, మండల అధ్యక్షులు ఎకగ్రివంగా నిర్ణయించారు. అధిష్టానం దృష్టిలో పెట్టుకొని సిపిఐ తో పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీకి టికెట్ ఇవ్వాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ ఎక్కువ 1985 నుండి కూడా కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్ కే కేటాయిస్తూ వస్తున్నారని, సిపిఐ నాయకులు అర్థం చేసుకొని వారి బలం ఎక్కడ ఉందో అక్కడ నుండి పోటీ చేస్తే మంచిదనో, అనవసరమైన తప్పుడు ప్రచారాలు చేయకూడదని కోరారు. నియోజకవర్గంలో నలభై అయిదు వేల సభ్యత్వాలు చేశామని, నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని అధిష్టానానికి విన్నవించుకున్నామని, తెలిపారు. కొత్తగూడెంలో బీసీ సామాజిక ఓటర్లు ఎక్కవ మంది ఉన్నారని, బీసీ సామాజిక వర్గానికి, కొత్తగూడెం సీటు కేటాయిస్తే, గెలుపు సునాయాసంగా గెలుస్తుందనీ, తెలిపారు. సిపిఐ పార్టీ వారు కొత్తగూడెంలో కాకుండా వేరే ఎక్కడైనా పొత్తులో భాగంగా తీసుకోవాలని నియోజకవర్గ పట్టణ/మండల అధ్యక్షులు ఎకగ్రివతీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి రాజశేఖర్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లీ రాజు, ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ కాలం నాగభూషణం, కొత్తగూడెం పట్టణ మైనార్టీ జనరల్ సెక్రెటరీ గులాం మతిన్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జేరినా,కొత్తగూడెం పట్టణ మైనార్టీ ఉపాఅద్యక్షులు మహ్మాద్ అక్బర్,చుంచుపల్లి మండల యస్సీ సెల్ అద్యక్షులు శనగ లక్ష్మణ్,చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మాద్ పక్రొద్దిన్, పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దిన్,పట్టణ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఖాదర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి,పాంచాల నాగభూషణం, కలిపాక సత్యనారాయణ, సారంగాఫణి, నాగేంద్ర,మొద్దు శీను,థామస్, సాంబయ్య, దేవ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆఫీస్‌పై పోలీసుల దాడిని ఖండించండి




**ఇల్లందు, అక్టోబర్ 10(మనం న్యూస్):** ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంపై పోలీసుల దాడిని ఖండించాలని న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ మధు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మండల వెంకన్న, న్యూడెమోక్రసీ మైబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడారు. అక్టోబర్ 9న సాయంత్రం5 గంటలకు ఇల్లందులో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆఫీస్ పై పోలీసులు దాడి చేసి ఆఫీసులో గదులన్నింటిని సోదా చేశారని, ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ఎక్కడున్నాడని ఆఫీస్ బాయ్ ని దబాయించి అడిగారని తెలిపారు. వచ్చిన పోలీసులు మఫ్టీలో ఉన్నారు. ఆఫీసులో ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేశారు. మధు రహస్య నాయకుడు కాదు. లీగల్గా చట్టబద్ధంగా పనిచేస్తున్నాడు. మధు గురించి ఆరా తీయాల్సిన అవసరం లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయంగా దెబ్బతీయడానికి అధకార పార్టీ ఈ దాడులు చేపిస్తుందన్నారు. మధును అరెస్టు చేపించి తప్పుడు కేసులు పెట్టి రాజకీయ లబ్ధి కోసం పోలీసుల ద్వారా ఆఫీస్ పై దాడి చేయించారన్నారు. గత ఎన్నికలలో కూడా అధికార పార్టీ ఈ విధంగా మధును అరెస్ట్ చేసి తప్పుడు కేసులు పెట్టి జైలు నుండి బయటకు రాకుండా నిర్బంధించిందన్నారు. ప్రభుత్వ ఈవైఖరిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,మేధావులు ఖండించాలని కోరుతున్నా మన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు యాకన్న, ఎస్కే.ఉమర్, ఖమ్మం జిల్లానాయకులు వై. ప్రకాష్, పోలారం సర్పంచ్ వాంకుడోత్ సరోజిని,పోసారం సర్పంచ్ వాంకుడోత్ శ్రీను, బోయితండా సర్పంచ్ బి. సంతు,ఏఐకేఎంఎస్ జిలా్ల అధ్యక్ష, కార్యదర్శులు బట్టు ప్రసాద్, కందగట్ల సురేందర్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, రాష్ట్రనాయకులు డి. ప్రసాద్, ఎఓడబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వై.జానకి, అరుణోదయ జిల్లాప్రధానకార్యదర్శి ఎనగంటి చిరంజీవిపాల్గొన్నారు.

# కల్లూరు తహశీల్దార్‌గా సాంబశివుడు



**కల్లూరు రూరల్, అక్టోబర్ 10(మనం న్యూస్):** కల్లూరు నూతన తహశీల్దార్‌గా పులి సాంబశివుడు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సాంబశివుడు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేస్తూ పదోన్నతిపై కల్లూరుకు తహశీల్దార్‌గా వచ్చారు. గతంలో పని చేసిన తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతల్లో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని సాంబశివుడు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కల్లూరుకు బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.

# గులాబీలో జోరు...

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభ్యర్థులు హడావుడి చేశారు. నిత్యం జనంలో తిరుగుతూ ప్రజల సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అసంతృప్తివాదులను జోకొడుతూ నియోజకవర్గాల్లో కలియతిరిగారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక సిఎం పర్యటనలు ఖరారైంది. దీంతో మళ్లీ ప్రచారం ఉధృతం కానుంది.

**వారంలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన..**

కాంగ్రెస్ అభ్యర్థుల మరో వారం రోజుల్లో ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. అనంతరం కాంగ్రెస్ ప్రచారాన్ని ఉధృతం చేయనుంది. ఇప్పటికే అగ్రనేతల బస్ యాత్రలకు ప్రణాళికలు రచిస్తోంది. జిల్లాలో అగ్రనేతల పర్యటనలుండే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే ఇంటింటికి కాంగ్రెస్ అంటూ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో తిరుగుతున్నారు. ఇటీవల తుక్కుగూడలో ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను నిత్యం ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ స్కీమ్‌ల గురించి వివరిస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాలు విస్తతంగా జరుగుతున్నాయి. అయితే అభ్యర్థుల ప్రకటన మాత్రం లేకపోవడంతో క్యాడర్‌లో కొంత అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. దసరా తర్వాత ఆ పార్టీ కూడా ప్రచారాన్ని ఉధృతం చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే వామపక్షాలతో పొత్తు కుదరడంతో ఏఏ స్థానాలు వదులుకోవాల్సి వస్తుందోనని ఆ పార్టీలో టెన్షన్ నెలకొంది. భద్రాచలం, కొత్తగూడెం సీట్లు సిపిఎం, సిపిఐకి కేటాయించారనే వార్త సోమవారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో కాంగ్రెస్ నేతలు ఉలిక్కిపడ్డారు. అధిష్టానం నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడతో కాస్త ఉపశమనం కలిగింది.

**కదలిక లేక బిజెపి**

జిల్లా బిజెపిలో ఎలాంటి కదలికలు కనిపించడం లేదు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో హడావుడి చేసిన ఆ పార్టీ నేతలు ఇటీవల కాలంలో సైలెంట్ అయ్యారు. ఇటీవల అమిత్ షా సభ జరిగిన తర్వాత ఆ పార్టీ నేతలు పెద్ద పెద్ద కార్యక్రమాలు చేపట్టినట్లు కనిపించడం లేదు. ఆశవాహుల నుండి దరఖాస్తులు కోరడంతో భారీగానే దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించలేదు. ప్రచార కార్యక్రమాలు ప్రారంభం కాలేదు. గతంలో ఖమ్మంలో హడావుడి చేసే నేతలు ఎందుకు సైలెంట్ అయ్యారో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. మొత్తంగా దసరా తర్వాత అన్ని పార్టీలు ప్రచారం ఉధృతం చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# సిఎం టూర్ ఖరారు

## 27న పాలేరుకు సిఎం రాక నవంబర్ 1న సత్తుపల్లి, ఇల్లందు 5న కొత్తగూడెం, ఖమ్మంలో బహిరంగ సభలు

**ఖమ్మం, అక్టోబర్ 10(మనం బ్యూరో):** జిల్లాలో సిఎం టూర్ ఖరారైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థుల తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచారం నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఈ నెల 27న పాలేరుకు రానున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. మళ్లీ నవంబర్ 1న సత్తుపల్లి, ఇల్లందులో జరిగే సభల్లో పాల్గొని ప్రసంగిస్తారు. తర్వాత నవంబర్ 5న మళ్లీ రానున్నారు. కొత్తగూడెం, ఖమ్మంలో పర్యటించనున్నారు. రెండో చోట్లా జరిగే బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. మొత్తంగా మూడు సార్లు జిల్లాకు రానున్నారు. ఈ మేరకు సిఎం పర్యటన ఖరారైంది.

# పకడ్బంధీగా ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ, నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3న ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్, సి-విజిల్ లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న పొలిటికల్ ఫంక్షనరీ ల ఫోటో లను 24 గంటల్లోగా, ప్రభుత్వ స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను, గోడలపై రాతలను 48 గంటల లోగా తొలగించాలని, అలాగే ప్రయివేట్ స్థలాల్లో 72 గంటల్లోగా తొలగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల ప్రవర్త నియమావళిని ప్రభావంతంగా అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వార్డులు, ఎస్ఎస్టి, వివిఎస్టి, ఎంసిఎంసి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఇప్పటికే క్రియాశీలకం చేశామన్నారు. నామినేషన్ల స్వీకరణకు 10 రోజుల ముందు వరకు అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు, మీడియా ప్రతినిధులు, సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రతిష్టాత్మకమైనవని అన్నారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధన లు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేసారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరు కూడా తప్పుడు ఫేక్ మెసేజ్ లను ఫార్వర్డ్ చేయవద్దని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్సీ...?

(మొదటి పేజీ తరువాయి)

**మంత్రి అజయ్ ప్రారంభించిన పనుల్ని సాధించింది మాజీ ఎమ్మెల్సీయే ..**

ఇటీవల భద్రాచలం పట్టణంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంచిన పనులను మాజీ ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి దగ్గర మాట్లాడి అనుమతులు తీసుకువచ్చి ప్రారంభానికి నాంది పలికితే ఆ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ని మంత్రి ,అధికార పార్టీ ఆహ్వానం అందించలేదని ఇది కష్టపూరిత నిర్ణయమే అని అతని వర్గం భావిస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎమ్మెల్సీ చేరనున్నట్లు వార్తలొస్తున్నాయి. తన గురువు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఒక విధంగా తనకు కూడా ప్లస్ అవుతుందని మాజీ ఎమ్మెల్సీ భావిస్తున్నట్లు సమాచారం.

# కేటీఆర్ వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోవాలి

## బిజెపి అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్

**ఖమ్మం, అ క్టోబర్ 10(మనం న్యూస్)**: రెండు రోజుల్లో పులి బయటకు వస్తుందంటూ ప్రతిపక్షాలను విమర్శించడం కేటిఆర్‌కు సరైంది కాదని , అతని అజ్ఞాతకు నిదర్శనమని, వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ నాన్న నిజంగా పులి అయితే మొన్న తిరుపతిలో జరిగిన సంఘటన , మీకు , మీ నాన్న కు జరుగు తీరుతుందని కెటిఆర్‌కు హితవు పలికారు. నిజంగా పులి జన స్రవంతిలోకి రాదని, అది వస్తే ప్రజల ప్రాణాలకు హానీకరమని, ప్రజల రక్షణ ఉండదని, అటవీ అధికారులు పులలను కెమెరాల ద్వారా గుర్తించి అవి సంచరించే చోట వాటిని బోన్లలో బంధించి ప్రజలను కాపాడతారని పేర్కొన్నారు. మిమ్మల్ని కూడా ఈ ఎన్నికలలో ప్రజలు ఫామ్ హౌస్ కే పరిమితం చేస్తారని విమర్శించారు. ఆ కాలం ఎంతో దూరంలో లేదని , మీ కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లిందని , తెలంగాణ ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారు, మీ మోసాన్ని , దగాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు . భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే మీ అవినీతిని బట్టబయలు చేస్తారని ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. ప్రధానమంత్రి నీ విమర్శించే హక్కు మీకు గాని , మీ నాన్న కు గాని , ఇతర మంత్రులకు గాని లేదని పేర్కొన్నారు. ప్రధాని మంత్రి వస్తే స్వాగతం పలకని ముఖ్యమంత్రి తక్షణమే ఆ మాటలని ఉపసంహరించుకోవాల ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి , జిల్లా మహిళ అధికార ప్రతినిధి కళ్లెం విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .




# వెలుగుమట్ల కస్తూరిభాయి గాంధీ గర్ల్స్ కాలేజి పిల్లలకు భద్రత కల్పించండి

### డిఎస్ఓ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి

**ఖమ్మం, అక్టోబర్ 10(మనం న్యూస్)** : వెలుగుమట్ల కస్తూరిభాయి గాంధీ బాలికల కాలేజి లో విద్యార్థులకు భద్రత కల్పించాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ(డిఎస్ఓ) నాయకులు కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. తాము హాస్టల్‌ను సందర్శించామని, అక్కడ సరైన భద్రత లేని కారణంగా రాత్రి సమయంలో కొంతమంది ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తిస్తూ , హాస్టల్ పరిసరాలలో నగ్నంగా తిరుగుతూ , విద్యార్థులకు అసభ్యకర రీతిలో సైగలు చేస్తూ , బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తేలినట్లు తెలిపారు. 300 మంది విద్యార్థులకు పైగా ఉన్న ఆ కళాశాలలో కేవలం రెండు సీసీ కెమెరాలు ఉన్నాయని, ఒక మహిళా వాచ్ మెన్ మాత్రమే ఉంటుందని , పైగా అదంతా కూడా జన సంచారం లేని ప్రాంతమని, చీకటి పడితే ఆ హాస్టల్ దగ్గరలో గల మద్యం దుకాణంలో మద్యం తీసుకుని హాస్టల్ పరిసరాలలో గల ఖాళీ స్థలాలలో మద్యం సేవించి ఆ మత్తులో హాస్టల్ విద్యార్థులపై ఇటువంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తక్షణమే స్పందించి విద్యార్థులు చదువుకునే చోట నిర్వహిస్తున్న మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలెబోయిన సౌరబ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు రేగళ్ల సతీష్, ఖమ్మం పట్టణ కమిటీ కార్యదర్శి కల్తీ స్టాలిన్, చిట్టిబాబు, అక్షయ, సాగర్, నూతన్ కుమార్, మమత తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్‌సి అమలుపై ఉద్యోగుల్లో నిరుత్సాహం

### టీఎన్జీఓ యూనియన్ సర్వ సభ సమావేశంలో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్

**మధిర, అక్టోబర్ 10(మనం న్యూస్)**: డీఏ,హెచ్ ఆర్ఏ,ఐఆర్,పీఆర్ సి అమలుపై ఉద్యోగులు నిరుత్సాహంతో ఉన్నారని టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ పేర్కొన్నారు. మధిర తాలూకా యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు సుదర్శన్,మల్లారెడ్డి ల అధ్యక్షతన మధిర ఎంపిడిఓ కార్యాలయ మీటింగ్ హాల్ లో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం, హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అఫ్జల్ హసన్ మాట్లాడారు. భవిష్యత్ లో ఉద్యోగుల న్యాయమైన హక్కులైన పేస్కేల్ సీపీఎస్ రద్దు డీ ఏ ల సాధన కోసం కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈహెచ్ఎస్ తో పాటు పెండింగ్ డీఏ బకాయిలు వచ్చి ఉంటే,ప్రభుత్వం పట్ల ఉద్యోగులకు కొంత సానుకూలత ఉండేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యల పట్ల,యూనియన్ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. అలాగే ఉద్యోగుల సొంతింటి కల అయిన, ఇండ్ల స్థలాల ప్రక్రియ సభ్యత్వ నమోదు నేటితో పూర్తయినట్లు చెప్పారు. ఉద్యోగులకు ఇండ్లస్థలాలు వచ్చేందుకు కృషి చేస్తానని అఫ్జల్ హసన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళావిభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,రూరల్,కల్లూరు,వైరా యూనిట్ ల అధ్యక్షులు వెంకట్ రెడ్డి,సవర్జన్ పాల్,శివ స్వప్న ,మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, హాస్పిటల్ ఫోరమ్ ఫిరంగి శ్రీను ,డిగ్రీ కాలేజీ ఫోరమ్ గులాం అఫ్జల్ జిల్లా బాధ్యులు వై.శ్రీనివాసరావు,అఖిలా,మధిర తాలూకా యూనిట్ బాధ్యులు జ్యోత్స్న, లక్ష్మణ్ రావు ,పద్మావతి ,ఉష ,కొండలు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా భట్టు మంజుల నియామకం

### నియామక ఉత్తర్వులు అందచేసిన ఎంఎల్ఏ వనమా

**పాల్వంచ, అక్టోబర్ 10 (మనం న్యూస్)**: పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా భట్టు మంజుల ను కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు నియమించారు. ఈ మేరకు మంగళవారం పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో మంజులకు వనమా నియామకపు ఉత్తర్వులు అందచేశారు. మంజుల పాల్వంచ పట్టణ పరిధి లోని నవభారత్ నివాసి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘువేంద్రరావు, డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ నాయకులు కొత్వాల సత్యనారాయణ, కాల్వ ప్రకాష్ రావు, దాసరి నాగేశ్వరరావు, కాసుల వెంకట్, బత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, టీడీపీ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజ్



**మధిర, అక్టోబర్ 10(మనం న్యూస్)**: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన మధిర మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డ్ (అంబారుపేట) చెందిన కాంగ్రెస్ టీడీపీ, వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి 30 కుటుంబాలు వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్లో చేరారు. వారికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో జరిగినటువంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మధిరలో జరిగిందన్నారు. ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అంబారుపేట నుండి చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పథకాలు పేరు చెప్పి ప్రజలను మోసం చేశారు...

### భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య




**భద్రాచలం, అక్టోబర్ 10 (మనం న్యూస్)** : పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వపు హామీలు, మోసపూరిత పథకాల పేరుతో తెలంగాణలోని పేద ప్రజలను పచ్చిగా మోసం చేశారని భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి పేద దళితుడికి దళిత బంధు ఇచ్చినాకే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానన్న కేసిఆర్, ఆ పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో అమలు చేయకుండానే ఎన్నికలకు సిద్ధమయ్యాడని విమర్శించారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూములు ఇస్తానని, గృహలక్ష్మి పథకాం ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తామని చెప్పారని, వాళ్ల మాయ మాటలు నమ్మి పేదలు గుడిశెలు పీకేసుకున్నారని అన్నారు. ఇలా పథకాల పేరుతో దళిత, గిరిజన, మైనారిటీ, బహుజనులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. నవంబర్ 30వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు వారి ఓటు హక్కు ద్వారా బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కోఆర్డినేటర్, టిపిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్, భత్తుల తిరుపతయ్య, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదారి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# కథ కంచికి... బీఆర్ఎస్ ఇంటికి...!

–కేసీఆర్ పాలనతో ప్రజలు విసుగుపోయారు
– ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారు
–కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
–నేలకొండపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం



**నేలకొండపల్లి రూరల్, అక్టోబర్ 10(మనం న్యూస్):** తెలంగాణలో బీఆర్ఎస్ కథ ముగిసిందని... ఆ పార్టీ నేతలందరూ ఇంటికి పరిమితమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం రామచంద్రపురం, సుర్దేపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ రెండు గ్రామాల్లోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. హస్తం పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనతో తెలంగాణ ప్రజలంతా విసుగిపోయారని పేర్కొన్నారు. ఇంకో 50 రోజులు మాత్రమే బీఆర్ఎస్ కు మిగిలి ఉన్నాయన్నారు. ఆ తరువాత ప్రజలు కోరుకుంటున్న ఇందిరమ్మ రాజ్యమే అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో ప్రసాద్ రెడ్డి వెంట మోహన్ రెడ్డి, పల్లెబోయిన లక్ష్మీనారాయణ, లక్కం ఏడుకొండలు, నెల్లూరి భద్రయ్య, శ్రీను, కొడాలి గోవిందరావు, చెర్వు స్వర్ణ, మామిడి వెంకన్న, మన్నె నగేష్, అనంతు సత్యం, కట్టెకోల సుధాకర్, వాకా శ్రీనాథ్, జాన్ రెడ్డి, చిలకల సీతారావమ్మ, గరిడేపల్లి రామారావు, కడియాల శ్రీను, చింతనిప్పు సైదులు, సీత్యా తదితరులు ఉన్నారు.

# మీడియా సెంటర్, మానిటరింగ్ సెల్ ప్రారంభం

**ఖమ్మం, అక్టోబర్ 10(మనం బ్యూరో) :** నూతన కలెక్టరేట్ లోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ సెల్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలో టెలివిజన్లు, ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సంబంధ వార్తలు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు చేరవేయాలన్నారు. ఎన్నికల సంబంధిత ప్రకటనలు, ప్రచారాలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. ప్రకటన, ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ఖర్చు విషయమై రేట్ కార్డు ను పొంది, ఆ ప్రకారం ఎప్పటికప్పుడు సంబంధిత పార్టీ, అభ్యర్థుల ఖర్చులో పొందుపర్చే విధంగా వ్యయ పరిశీలకులకు సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమయినవని, సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, ఎంసిఎంసి కమిటీ సభ్యులు వి.వి.ఆర్.ఆర్.పి. ఫణికుమార్, సీనియర్ పాత్రికేయులు ఎన్. వెంకట్రావు, డిపిఆర్వో కార్యాలయ టైపిస్టు ఎస్. శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చెక్ పోస్టులను పకడ్బందీగా నిర్వహించాలి

– వైరా ఎన్నికల అధికారి సత్య ప్రసాద్

**ఏన్కూరు, అక్టోబర్ 10(మనం న్యూస్):** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సరిహద్దుల్లోని చెక్ పోస్టులను పకడ్బందీగా నిర్వహించాలని వైరా నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం ఏన్కూరు-జూలూరుపాడు, ఏన్కూరు-కామేపల్లి మండలాల సరిహద్దుల్లో ఏర్పాటు చేయాల్సిన చెక్ పోస్టుల ప్రదేశాలను ఆయన పరిశీలించారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పెంచాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును సీజ్ చేయాలని ఆదేశించారు. వాహనాలను తనిఖీ చేయాలని అన్నారు. చెక్ పోస్టులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, వైరా, ఏన్కూరు తహసిల్దార్లు శ్రీనివాస్, శేషగిరిరావు, ఎండిఓ టి.కృష్ణ, ఎస్ఐ బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ విద్యుత్ మోటార్ల దొంగలు

... పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు



**నేలకొండపల్లి రూరల్, అక్టోబర్ 10 (మనం న్యూస్):** గత కొంతకాలంగా నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ మోటార్ల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను రైతులు, గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన మంగళవారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో జరిగింది. మండలంలోని రాజేశ్వరపురం, చెన్నారం, బోదులబండ, కోర్లగూడెం, కూసుమంచి మండలం మల్లేపల్లి తదితర గ్రామాలలో గత ఏడాది క్రితం నుండి రైతులకు చెందిన వ్యవసాయ విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడం స్థానిక పోలీస్ స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అదే క్రమంలో సోమవారం రాత్రి మండలంలోని ఆరెగూడెం గ్రామంలో స్థానిక కాలువ కట్టలపై, పొలాల వద్ద అమర్చిన వ్యవసాయ విద్యుత్ మోటార్లను గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు దొంగిలిస్తున్న విషయం తెలుసుకున్న రైతులు వారిని పట్టుకుని గ్రామపంచాయతీలో బంధించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వారిని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాహిత్య ప్రక్రియలలో నాటక రచన ప్రత్యేకమైనది

–జమలాపురం క్షేత్ర మహత్యం నాటక పుస్తకాన్ని ఆవిష్కరించిన సింగరేణి పీఓ



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 10( మనం న్యూస్):** తెలుగు సాహిత్యంలోని అనేక ప్రక్రియలలో నాటకము అత్యున్నత మైనదని సింగరేణి పీ.ఓ.యస్.వెంకటాచారి అన్నారు.మంగళవారం ఆయన ప్రముఖ కవి,నాటక రచయిత,నంది అవార్డు గ్రహీత హెచ్.వి.యల్.ప్రసాదుబాబు రచించిన జమలాపుర క్షేత్ర మహత్యం నాటక పుస్తకాన్ని ఆవిష్కరించారు. సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన పుస్తక ఆవిష్కరణ తరువాత వెంకటాచారి మాట్లాడుతూ నాటక కవిగా ప్రసాదుబాబు జమలాపురం క్షేత్ర విశిష్టతను కళ్ళకు కట్టారని అన్నారు. జాతీయ అవార్డు గ్రహీత మధుసూదన రాజు మాట్లాడుతూ క్లిష్టమైన నాటక రచనను సులభంగా రచించి,సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు కూర్చారని తెలిపారు. డాక్టర్ హర్షిత్,సృజన బాధ్యులు రామకృష్ణ, పసుపులేటి నాగేశ్వరరావు, గండ్ర కిషోర్ కుమార్ రెడ్డి, తదితరులు నాటక పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## టిఆర్టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుకి పితృవియోగం



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 11 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు తండ్రి ధరావత్ గోలియా అనారోగ్యంతో మరణించారు. మంగళవారం ఆయన భౌతిక గాయాన్ని టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వామపక్ష భావజలం కలిగిన గోలియా మరణం అణగారిన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి ఉన్నత విద్యాభ్యాసం ద్వారా తన వారసులను సైతం వామపక్ష భావజాలం దిశగా పయనింప చేసిన మహనీయుడు గోలియా అని కొనియాడారు. తన కుటుంబంతో పాటుగా సమీప ప్రాంత పిల్లలను సైతం చదువుకోవాలని వెన్నుతట్టి ప్రోత్సహించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు తూమాటి సుదర్శన్,టిపిటిఫ్ మండల అధ్యక్షుడు వీరభద్రం,ఉపేందర్ రావు,జమ్ముల వెంకటేశ్వర్లు,కట్టా అనిల్,దర్గయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల కైలాష్ యాత్ర



**ఖమ్మం, అక్టోబర్ 10(మనంన్యూస్):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అమృత్ మహోత్సవ్ మేరీ దేశ్ మేరీ మట్టి లో కైలాష్ యాత్ర ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు మేరీ దేశ్ మేరీ మిట్టి అని భారీ నినాదాలతో బోనాన్ని ఎత్తుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి, ఐక్య కోఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు రామ కుమారస్వామి, డాక్టర్ మార్జి యానా పాల్గొన్నార

# అభ్యర్థులు ఎవరైనా పార్టీ గెలుపే లక్ష్యం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీల పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, అక్టోబర్ 10(మనం న్యూస్):** కాంగ్రెస్ లో అభ్యర్థులు ఎవరైనా పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళ వారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీల పథకాలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే వాటిని అమలు చేస్తామని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున అధికారులు బిఆర్ఎస్ మత్తు వీడి నిస్పాక్ష పాతంగా వ్యవహరిస్తూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటించాలని సూచించారు. నగరంలో ఫ్లెక్సీ ల తొలగింపులో కొంత మంది అధికారులు తీరు ఎన్నికల కమిషన్ నియమావళి కి విరుద్ధంగా ఉందన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ నేతల ఫ్లెక్సీ లను తొలగించకుండా ముసుగు కప్పి ఉంచుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ మాత్రం తొలగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకు అన్ని విధాల సహకరిస్తుందని అధికారులు ఇప్పటికైన బి ఆర్ ఎస్ మత్తు వీడి పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి 24 గంటలు గడుస్తున్నప్పటికీ అధికారులు ఇంకా బీ ఆర్ ఎస్ మాయలో నే ఉన్నారని అసహనం వ్యక్తం చేశారు. నగరంలో పువ్వాడ అజయ్ బోర్డులు విపరీతంగా కనిపిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన బోర్డులను మాత్రమే తొలగించారని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా టిఆర్ఎస్ మత్తు వదిలి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను బేఖాతారు చేయకుండా ఎన్నికలను ప్రశాంత వాతావర ణంలో జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పువ్వాడ అజయ్ పేరుతో ఉన్న బోర్డులను తొలగించకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తొలగిస్తారని హెచ్చరించారు. వాల్ పెయింట్స్ కి సంబంధించి నగరంలో బీఆర్ఎస్వి కొన్ని వేల సంఖ్యలో ఉన్నాయని కాంగ్రెస్ వి మాత్రం ఎక్కడో ఒకటి మాత్రమే ఉన్నాయని వాటికి మున్సిపల్ కమిషన్ 4 లక్షల 14 వేల రూపాయలు ఫైన్ వేసిందని ఈ లెక్క ప్రకారం చూస్తే పువ్వా డ అజయ్ కుమార్ పేరుతో ఉన్న పోస్టర్ లకు సుమారు 4 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటది అన్నారు.ప్రభుత్వ అధికారుల తీరు ఇప్పటికైన మార్చుకావాలని హెచ్చరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను బూత్, డివిజన్ అధ్యక్షులతో కలిసి ప్రతి గడపకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని ఈ సారి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ప్రచారాలు ముమ్మరం చేయాలని కాంగ్రెస్ కార్యాచరణ ప్రణాళిక ప్రజల్లోకి తీసుకెల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలిదు, వెంకటేశ్వర్లు, లాకవత్ సైదులు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, కొప్పెర సరిత ఉపేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటే బాబా, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపా అధ్యక్షుడు కొంటేముక్కుల నాగేశ్వరరావు ,రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, సేవా దల్ నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహమూద్, బోజెడ్ల సత్యనారాయణ, షేక్ రజి, కొలికపొంగు రమేష్, పర్వత శ్రీను, వీరయ్య గౌడ్,భిమరెడి రమేష్, సక్రు, ఖదీర్, జాని పాషా, తది తరులు పాల్గొన్నారు

# ఖమ్మం నగరంలో అదరహో అనిపించిన పల్సర్ మానియా 2. స్టంట్ షో..

**ఖమ్మం, అక్టోబర్ 10(మనం న్యూస్):** వెంకటరమణ బజాజ్ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్లో పల్సర్ బైక్ తో గోస్ట్ రైడర్లు అబ్బురపరిచే విన్యాసాలు ఆహుతులను అలరించాయి.. గోస్ట్ రైడర్లు పల్సర్ బైక్ తో చేసే విన్యాసాలు చూడడానికి ఖమ్మం ప్రజలు భారీగా పెవిలియన్ గ్రౌండ్ కు తరలివచ్చారు..తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వెంకటరమ బజాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. డ్రైవింగ్ లైసెన్స్ ఉండి రిజిస్ట్రేషన్ చేసుకున్న యువకులుకు గోస్ట్ రైడర్స్ స్టన్స్ చేసే విధంగా శిక్షణ ఇచ్చి పల్సర్ బైక్ తో స్టన్స్ చేయించారు..స్టన్స్ చేయడానికి యువకులు ఆసక్తి చూపించారు..ఖమ్మంలో పల్సర్ స్టంట్ షో ను వివిసి, వీఆర్వి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. అనంతరం నూతన పల్సర్ ఎన్ 150 బైక్ ను వివిసి, వీఆర్వి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, బజాజ్ తెలంగాణ ఆర్ఎం సాయి హరి లాంచ్ చేశారు. స్టంట్ షో ప్రత్యేకత గురించి ఆహుతలకు వివరించారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో, ముఖ్య పట్టణాలలో పల్సర్ మానియా 2.0 స్టంట్ షోస్ జరుగుతున్నాయని, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కంప్లీట్ చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో పల్సర్ స్టంట్ షో నిర్వహించే అవకాశం ఖమ్మం పట్టణానికి ఇచ్చినందుకు బజాజ్ తెలంగాణ ఏరియా మేనేజర్కి కృతజ్ఞతలు తెలిపారు.



**భారతదేశంలో యూత్ కి బాగా నచ్చిన వెహికల్ పల్సర్ బైక్..**

అందరికీ నచ్చే విధంగా మంగళవారం గోస్ట్ రైడర్స్ స్టన్స్ విన్యాసాలు చూడడానికి వచ్చిన యువకులకు, పల్సర్ అభిమానులకు కన్నుల పండగ ఉంది. ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటరమణ బజాజ్ డైరెక్టర్ వంకాయలపాటి వీరేన్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర బజాజ్ సేల్స్ ఆర్ఎం సాయి హరి, తెలంగాణ రాష్ట్ర సర్వీస్ ఆర్ఎం స్టాలిన్, తెలంగాణ రాష్ట్ర బజాజ్ ఏఎస్ఎం ఆర్జు తదితరులు పాల్గొన్నారు.

# మడుపల్లి అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా తనిఖీలు

**మధిర, అక్టోబర్ 10(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఆంధ్రా నుండి మందు నగదు తెలంగాణ రాష్ట్రంలోనికి అక్రమంగా తీసుకొని రాకుండా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. మధిర మడుపల్లి చెక్ పోస్ట్ వద్ద టౌన్ ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. విజయవాడ, పెనుగంచిప్రోలు ఆంధ్ర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాల్ని పాటించాలని



# ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 10(మనం న్యూస్):** కేంద్రం ఎన్నికల సంఘం ఎలక్షన్ కోడ్ ప్రకటించిన నేపథ్యంలో తిరుమలాయపాలెం ఎస్ఐ వరాల శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేపట్టారు. ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై వచ్చే ప్రతి వాహనాన్ని ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై దమ్మాయి గూడెం సమీపంలో ఆయన పరిశీలించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్.వెంకటేశ్వర్లు, మల్సూర్ పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలు ప్రారంభం



**ఖమ్మం, అక్టోబర్ 10(మనం బ్యూరో:** స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లో ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలను పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటర్లను డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకై ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి బృందాలను నిఘాను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జిల్లాలో 15 ఫ్లయింగ్ స్క్వాడ్, 24 ఎంసిసి, 15 ఎస్ఎస్టి బృందాలను ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. 8 గంటల షిఫ్ట్ చొప్పున 24 గంటలు ఈ బృందాలు పనిచేస్తాయన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లో ఒక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, పోలీస్, వీడియో గ్రాఫర్ లు ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీఓ విద్యాచందన, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**నేలకొండపల్లి రూరల్, అక్టోబర్ 10(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియమ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, యువజన సంఘాలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ సతీష్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో రాజకీయ నాయకులు, యువజన సంఘాలు, ప్రజా సంఘాల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఎటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయకూడదని, రాజకీయ నాయకులకు అనుకూలంగా, ప్రతికూలంగా పోస్టులు పంపించడం చట్టరీత్య నేరమన్నారు. వాట్సాప్ గ్రూపులలో వ్యక్తిగత విమర్శలకు పాల్పడడం, చర్చలు చేయడం మానుకోవాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, బోయిన వేణు, వివిధ యువజన సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్


## ఎన్నికల బందోబస్తు వసతి ఏర్పాట్లపై పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ



**మహబూబాబాద్, అక్టోబర్ 10 (మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మరిపెడ, డోర్నకల్ మండల కేంద్రాలలో రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో విధుల నిర్వహణ కై బందోబస్తుకు సిఏపిఎఫ్ బలగాల వసతి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శశాంక ఎస్పీ జి.చంద్రమోహన్ తో కలిసి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ముందుగా మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించి సిఏపిఎఫ్ సిబ్బంది ఉండటానికి వసతులకై ప్రస్తుతం ఉన్న విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వేరే భవనానికి తరలించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రత్యేకమైన కాంపౌండ్ ఏర్పాటు చేయాలని అవసరమైన కరెంట్ టాయిలెట్స్ మిషన్ భగీరథ నీటి సరఫరా కార్పెంటర్ పనులలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేసి వసతిని ఏర్పాటు చేసి నెలాఖరులోగా ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం డోర్నకల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించి అనువైన కేంద్రాన్ని చూడాలని అధికారులను ఆదేశించారు.మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం వద్ద



ఎస్సీ బాలుర సంక్షేమ కళాశాల వసతి గృహాలను పరిశీలించి భవనానికి అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు లేకుండ అన్ని సదుపాయాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్కడ ఉన్న విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అన్ని వసతులు ఉన్న ప్రత్యామ్నాయ వసతి గృహానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డి.ఎస్పీ జి.వెంకటేశ్వరబాబు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు,నరసింహారావు, ఆర్సీఓ ట్రైబల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి, తొర్రురు, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు ప్రసన్నారాణి, రాజ్ కుమార్, మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్ తహసీల్దార్లు సైదులు, నాగభవాని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి 8వ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ సస్పెన్షన్

**తొర్రూర్, అక్టోబర్ 10 ( మనం న్యూస్):** తొర్రూరు మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ ను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేసినట్లు బిఆర్ఎస్ పట్టణ కమిటీ ప్రకటించినది. బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసి మంత్రి ఆదేశాలతో పార్టీ నుండి సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ , మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు , పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండి జలీల్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్ల జంపన్న ఎనిమిదో వార్డు నాయకులు అల్లం అర్జున్ రాజు ,బిఆర్ఎస్ పార్టీ 8వార్డు ప్రధాన కార్యదర్శి రెబెల్లి కృష్ణమూర్తి పస్తం శ్యాంసుందర్, పట్టణ టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి మెండిస్, తూర్పాటి సుభాష్ ,ఎండి మాలిక్ ,సంతోష్ ,విజయ్ ,పేర్ల సాయి పాల్గొన్నారు.

## పెయింటర్ల సంఘం అధ్యక్షులుగా జలగం శ్రీనివాస్

**పెద్దవంగర, అక్టోబర్ 10(మనం న్యూస్):** పెద్దవంగర మండల కేంద్రంలో పెయింటర్స్ యూనియన్ మండల స్థాయి నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా జలగం శ్రీనివాస్ ,





ప్రధానకార్యదర్శిగా సోమారపు పరుశరాములు, ఉపాధ్యక్షులుగా దంతాలపల్లి సతీష్, కార్యదర్శిగా దంతాలపల్లి జయరాజ్, సలహాదారులుగా గుంటుక యాకన్న ,దంతాలపల్లి సోమనర్సయ్య, కోశాధికారిగా దంతాలపల్లి శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జలగం శ్రీనివాస్ మాట్లాడుతూ పెయింటర్స్ యూనియన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, పెయింటర్స్ యొక్క సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారికి అన్ని విధాల అండదండగా ఉంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పెయింటర్స్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు

**పెద్దవంగర, అక్టోబర్ 10, (మనం న్యూస్):** పెద్దవంగర మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యు డైస్, ఎఫ్ ఆర్ ఎస్ ఫేస్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భూదారపు శ్రీనివాస్, ఎర్రోజు విజయ్ కుమార్, చిక్కాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం

### బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు

**తొర్రూర్, అక్టోబర్ 10 (మనం న్యూస్)** :డబుల్ ఇంజన్ సర్కారు తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు తెలిపారు. తొర్రూరు లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు లో బీజేపీ క్రియాశీల పాత్ర పోషించి తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిందని, కేసిఆర్ కుటుంబం మాత్రమే తెలంగాణ తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ప్రపంచంలో అగ్ర దేశాల సరసన చేర్చారని తెలిపారు. భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని, డిల్లీ వేదిక గా జి20దేశాల సదస్సు కు మోడీ నాయకత్వం వహించి ఆ దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీ సర్కారు ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కారు ఉండడం వల్ల ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా సాగుతుందని, తెలంగాణ లో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే డబుల్ ఇంజన్ సర్కారు ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ని పరుగులెత్తిస్తామని తెలిపారు. ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావు సంతలో పశువులను కొన్నట్లు పక్క పార్టీ వాళ్ళను కొనుక్కోవడం



సిగ్గుచేటు అని, నైతిక విలువలు లేకుండా కేవలం అధికారమే పరమావధిగా రాజకీయాలు చేస్తూ విచ్చలవిడిగా డబ్బు,మద్యం, ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు గెలవడం కోసమే దుష్ట రాజకీయాలు చేస్తున్నారు అని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా,గారడి విద్య లు ఎన్ని ఆడినా,ఎంత మంది పక్క పార్టీల వాళ్ళను కొనుక్కున్నా, కోవర్ట్ లను ఎంత మంది ని పెట్టుకున్నా ఈసారి ఎర్రబెల్లి పాలకుర్తి ప్రజల చేతిలో ఓటమి తప్పదు అని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు, ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, అర్బన్ ఉపాధ్యక్షుడు నడిగడ్డ ఉపేందర్, అర్బన్ కార్యదర్శి జలగం రవి, పాల్గొన్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శిగా తుమ్మ వెంకటేశ్వర్లు

**తొర్రూర్ అక్టోబర్ 10( మనం న్యూస్):** గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శిగా తుమ్మ వెంకటేశ్వర్లు న్నికయ్యారు. మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మహబూబాబాద్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధానో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైనదని తెలిపారు. సర్వీస్



నిబంధనల మేరకు ప్రధానోపాధ్యాయుడు నడుచుకున్నప్పుడే తన విధుల్లో జాగ్రత్తగా ఉండేందుకు అవకాశం ఉంటుంది లేనట్లయితే అటు అధికారులతోటి ఇటు పోటి ఉపాధ్యాయులతోటి ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది వారు రాష్ట్రంలో కోర్టులో కేసులో కేసుల కారణంగా ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జిల్లా అధ్యక్షులు లచ్చురాం నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, ఎస్ వెంకటేశ్వర్లు, బాలాజీ, లక్ష్మణ్ ,వెంకటేశ్వర్లు ,బివి రావు ,టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కనెక్షన్ లేక ప్రారంభానికి నోచుకొని పల్లె దవఖానా

## నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

## పాత కేంద్రంలో సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్న సిబ్బంది

**గార్ల, అక్టోబర్ 10(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవఖానాలకు సొంత భవనాలు ఉండాలనే ఆలోచనలతో లక్షల రూపాయలు ఖర్చుచేసి పక్కా భవనాలు నిర్మించాలనే సంకల్పానికి పూనుకుంటే కాంట్రాక్టర్లు అధికారుల నిర్లక్ష్యంతో నేటికి పల్లె దవఖానాలు ప్రారంభానికి నోచుకోలేక పోతున్నాయి .గార్ల మండల కేంద్రంలో వాటర్ ట్యాంక్ పై నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం-1(పల్లె దవఖాన) అందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. సదురు పల్లె దవఖాన నిర్మాణ పనులను రెండు సంవత్సరాల క్రితం ఓ కాంట్రాక్టర్ కు అప్పజెప్పగా ఆ కాంట్రాక్టర్ బిల్లులు రాక సగం నిర్మాణంలో వదిలేసి పోయాడు మరల గత ఐదు నెలల క్రితం ఐటిడిఏ ఏఈ ఆ పనులను మరో వ్యక్తికి పురమాయించడంతో రెండు నెలలోనే పల్లె దవఖాన నిర్మాణ పనులను పూర్తి చేసినప్పటికీ ఏఈ నిర్లక్ష్యంతో విద్యుత్ సరఫరా కనెక్షన్ లేక గత రెండు నెలల నుండి ప్రారంభానికి నోచుకోలేదు. ఇదే విషయమై ఐటిడిఏ ఏఈని వివరణ కోరగా గత వారం రోజుల క్రితమే విద్యుత్ మీటర్ కు డిడి కట్టామని ఇంతవరకు మీటరు మంజూరు కాలేదని వచ్చిన వెంటనే విద్యుత్ సరఫరా కనెక్షన్ అందిస్తామన్నారు.




విద్యుత్ ఏఈని వివరణ కోరగా కేవలం పల్లె దవఖానకు కేటగిరి -2 కింద మీటరుకు పర్మిషన్ మాత్రమే ఇచ్చామని డిడి ఇంతవరకు కట్టలేదని డిడి కట్టిన వెంటనే మీటర్ మంజూరు చేస్తామన్నారు.

**ఇబ్బందులకు గురవుతున్న పల్లె దవఖాన సిబ్బంది**

సొంత భవనం లేక బిసి భవన్ లో కరెంట్ నీళ్ళు బాత్ రూం వంటి సౌకర్యాలు లేక పల్లె దవఖానను నడుపుతున్నామని అక్కడ తమ సామాగ్రి సైతం పోవడం జరుగుతున్నదని ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి కొత్త భవనాన్ని తమకు అందించాలని పల్లె దవఖాన సిబ్బంది కోరారు.

# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ బృందం ఏర్పాటు

**మహబూబాబాద్, అక్టోబర్ 10(మనం ప్రతినిధి):** విజిలెన్స్ అండ్ మానిటరింగ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని చాంబర్ నందు జిల్లాలో



ఏర్పాటైన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ తో జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ జి.చంద్రమోహన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా స్థాయి సీజ్ డిస్పోజల్ కమిటీని నియమించడం జరిగిందని సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేయాలని నేషనల్ హైవే లో చెక్ పోస్టులలో పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా స్థాయి నిర్బంధ నిర్మూలన కమిటీలో యు.మహేందర్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ మహబూబాబాద్ 8897252099, కిరణ్ కుమార్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మహబూబాబాద్ 9347363340,సత్యనారాయణ మూర్తి లీడ్ బ్యాంక్ మేనేజర్ మహబూబాబాద్. 9849659993,గోపీనాథ్, సీనియర్ ఇన్స్పెక్టర్ గా జిల్లా స్థాయి నగదు జప్తు నిర్మూలన కమిటీ రోజువారీ అమలులో ఉన్న నిబంధనల ప్రకారం వివిధ బృందాలు సమర్పించిన నివేదికలను నివేదికలను తెలియజేయాలని అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్, తొర్రూర్ ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఎల్డీఎం సత్యనారాయణ మూర్తి,కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ మహేందర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘించొద్దు

## రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 10(మనం ప్రతినిధి):** జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించకుండా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నియమావళి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలు, నియమావళిని స్పష్టంగా వివరించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టకూడని కార్యక్రమాలతో పాటు వ్యవహరించాల్సిన తీరుపై కలెక్టర్ రాజకీయ పార్టీల నాయకులకు తెలియజెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందం ఎల్లప్పుడూ పర్యటిస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు పలు సందేహాలను సమావేశంలో వ్యక్తం చేయగా అందుకు సంబంధించి వారి సందేహాలను కలెక్టర్ కె.శశాంక నివృత్తి చేశారు. అలాగే సీ-విజిల్



యాప్‌ను వినియగించుకోవాలని అన్ని రాజకీయ పార్టీల వారు తమ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా సమావేశంలో కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాలో టీమ్ ల వారీగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా ఫాలో అయి ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహరావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లను నిర్లక్ష్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం

## - కొత్తగూడెం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన ఏఐటియుసి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మనం ప్రతినిధి):** బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక భూమిక పోషిస్తున్న మైనింగ్, టెక్నికల్ సిబ్బంది పట్ల సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, పేరుకే ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లుగా పేర్కొంటున్నారే తప్ప తగిన



ప్రాధాన్యత ఇవ్వడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ సింగరేణి మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్ సబ్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ సంస్థకు ఎనలేని సేవలందించి పురోభివృద్ధికి తోడ్పాటును అందించి అనారోగ్యకారణాలతో మెడికల్ అన్ఫిట్ అయిన మైనింగ్, టెక్నికల్ సిబ్బందికి సరైన గౌరవం దక్కడం లేదన్నారు. హోదా తగ్గకుండా సర్ఫేస్ ఉద్యోగం కల్పించాల్సిన భాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. అనారోగ్యంతో అండర్గ్రౌండ్ అన్ఫిట్ అయిన మైనింగ్, టెక్నికల్ సిబ్బందికి సర్ఫేస్లో హోదా తగ్గకుండా విధులు కేటాయించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు మైనింగ్, టెక్నికల్ సిబ్బందిని భాద్యులుగా చేస్తూ క్రమ శిక్షణ చర్యల పేరుతో ఇంక్రిమెంట్ల కోతలు, డిప్రమోట్ చేసే విధానాలకు స్వస్థిచెప్పాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.వీరస్వామి, వి.మల్లికార్జున్ రావు, కిస్టోఫర్, జె.గట్టయ్య, మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాల వసతులపై పరిశీలన

## జిల్లా కలెక్టర్ శశాంక.. ఎస్పీ చంద్రమోహన్

**మరిపెడ, అక్టోబర్10 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ, డోర్నకల్ మండల కేంద్రాలలో రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో విధుల నిర్వహణ కై బందోబస్తు కు సిపిఎఫ్ బలగాల వసతి ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ముందుగా మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించి సిపిఎఫ్ సిబ్బంది ఉండటానికి వసతులకై ప్రస్తుతం ఉన్న విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, వేరే భవనానికి తరలించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకమైన కాంపౌండ్ ఏర్పాటు చేయాలని అవసరమైన కరెంట్, టాయిలెట్స్, మిషన్ భగీరథ నీటి సరఫరా, కార్పెంటర్ పనులలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేసి వసతిని ఏర్పాటు చేసి నెలాఖరులోగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డోర్నకల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించి అనువైన కేంద్రాన్ని చూడాలని అధికారులను ఆదేశించారు.మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం వద్ద ఎస్సీ బాలుర సంక్షేమ కళాశాల వసతి గృహాలను పరిశీలించి భవనానికి అవసరమైన చోట



మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు లేకుండ అన్ని సదుపాయాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్కడ ఉన్న విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అన్ని వసతులు ఉన్న ప్రత్యామ్నాయ వసతి గృహానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డి.ఎస్పీ జి.వెంకటేశ్వరబాబు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఆర్సీఓ ట్రైబల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి, తొర్రురు, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు ప్రసన్నారాణి, రాజ్ కుమార్, మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్ తహసీల్దార్లు సైదులు, నాగభవాని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తోనే సంక్షేమ పాలన

## ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు

## వైఎస్ఆర్టిపి నుండి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**దమ్మపేట, అక్టోబర్ 10(మనం న్యూస్):** బీఆర్ఎస్ తోనే సంక్షేమ పాలన కొనసాగుతుందని, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు తప్పక ఉంటుందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో వైఎస్ఆర్టిపి నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. మామిళ్లవారి గూడెం పంచాయతీకి చెందిన వైఎస్ఆర్టిపి మండల అధ్యక్షులు కూరపాటి నరేష్ సహా 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పాకాలగూడెం గ్రామం నుండి తోట రాములు, డాబా రామదాసు బిఆర్ఎస్ పార్టీలో



చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో యువకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ప్రజలకు సీఎం కేసీఆర్ అంటే నమ్మకమని ఆ నమ్మకంతోనే ఇతర పార్టీల నుంచి బి.ఆర్.ఎస్.లో చేరాలని అన్నారు.రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి గెలవడం ఖాయమని అన్నారు.